నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

శుక్రవారం 1 డిసెంబర్ 2023 | FRIDAY, DECEMBER 1, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు : 8 PAGES

# పోలింగ్.. 90.03 శాతం

**జిల్లాలో సజావుగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ**

## భువనగిరిలో 89.90 శాతం, ఆలేరులో 90.05 శాతం..

**ఉదయం నుంచే బారులుదీరిన ఓటర్లు**

3లో..



భువనగిరిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఓటు వేసేందుకు బారులుదీరిన జనాలు



- మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటెత్తిన ఓటర్లు
- కొన్నిచోట్ల రాత్రి వరకు కొనసాగిన పోలింగ్
- ఈవీఎంలలో భద్రంగా 40 మంది అభ్యర్థుల భవితవ్యం

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగిసింది. ఒకటీ రెండు చోట్ల ఈవీఎంలు కొద్దిసేపు మొరాయించడం మినహా ఎలాంటి సాంకేతిక సమస్యలు సైతం ఎదురు కాలేదు. జిల్లాలో 2 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు బారులుదీరి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం 5గంటల తర్వాత కూడా పెద్ద సంఖ్యలో ఓటర్లు క్యూలైన్లలో నిల్చుని రాత్రి వరకు ఓపికగా ఉండి ఓటేశారు. యువతతోపాటు పట్టణాల్లో నివసిస్తున్న వాళ్లు సైతం సొంతూర్లకు తరలివెళ్లి పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. భువనగిరిలో 89.90 శాతం, ఆలేరులో 90.05 శాతం పోలింగ్ నమోదైంది. రెండు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసిన మొత్తం 40 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తం కాగా వాటిని భారీ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్స్‌కు తరలించారు. ఈ నెల 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగనున్నది.

*– యాదాద్రి భువనగిరి, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ)*



మోటకొండూరు మండలం కదిరేణిగూడెంలో ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి



యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో ఓటు వేసిన బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

### ఓట్లు, పోలింగ్ శాతం వివరాలు

| నియోజకవర్గం | మొత్తం ఓట్లు | పోలింగ్ శాతం |
|---|---|---|
| భువనగిరి | 2,16,941 | 89.90 |
| ఆలేరు | 2,33,266 | 90.05 |

# అంచనాల్లో అభ్యర్థులు

**తమదే విజయం అంటూ అన్ని పార్టీల అభ్యర్థుల ధీమా**

- బూత్‌ల వారీగా తమకు వచ్చిన ఓట్లపై లెక్కలు
- ఏయే ప్రాంతాల్లో ఆధిక్యం లభిస్తుందనే దానిపై అంచనా
- ఎవరికి వారుగా విశ్లేషణలు
- ఆదివారం ఓట్ల లెక్కింపు... మధ్యాహ్నానికే ఫలితాలు

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఇక లెక్కింపు మాత్రమే మిగిలింది. కానీ పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుండగానే గెలుపోటములపై అంచనాల లెక్కలు మొదలయ్యాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు తమది గెలుపంటే తమదేనన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఎక్కడక్కడ తమకు ఎన్ని ఓట్లు లభించాయో విశ్లేషిస్తున్నారు. అభ్యర్థులు, వారి విజయం కోసం కృషి చేసిన అనుచరులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఇవే లెక్కల్లో మునిగి తేలుతున్నారు. పెరిగిన పోలింగ్ శాతం, ఆయా గ్రామాలు, పట్టణాల్లో జనం నాడిని విశ్లేషిస్తూ జిల్లా జనం సైతం ఎవరికి వారు లెక్కలు వేసుకుంటున్నారు. ఈ నెల 3న నల్లగొండలో 6, సూర్యాపేటలో 4, భువనగిరిలో 2 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఇప్పటికే ఈవీఎంలను ఆయా జిల్లా కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూమ్స్‌లో భద్రపరిచారు. ఈవీఎంలు అయినందున మధ్యాహ్నం ఒంటి గంట వరకే పూర్తి ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ)*



భువనగిరి మండలం మన్నెవారి పంపు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను సీల్ చేస్తున్న అధికారులు

3లో..

# కాంగ్రెస్ రౌడీయిజం

- కొలనుపాకలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కారుపై దాడి
- రాళ్లు రువ్వి కారు అద్దాలు ధ్వంసం
- పోలింగ్ సరళిని పరిశీలించకుండా అడ్డగింత
- ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడులు : మహేందర్‌రెడ్డి

2లో..



కొలనుపాకలో కాంగ్రెస్ నాయకుల దాడిలో పగిలిన గొంగిడి మహేందర్‌రెడ్డి కారు అద్దం